# 2 జాతీయ అవార్డులను కైవసం చేసుకున్న పోచంపల్లి అర్బన్ బ్యాంక్

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 26 :**ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వరసగా జాతీయ అవార్డులను పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కైవసం చేసుకుంటుందని అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ తెలిపారు. పురపాలక కేంద్రంలోని పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు శుక్రవారం ముంబైలో బి టు బి ఇన్ఫర్మేషన్ మీడియా2024. 25 అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలోని భాగంగా ఉత్తమ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ తో పాటు, బెస్ట్ యూత్ యంగ్ లీడర్ సీఈఓ సీత శ్రీనివాస్ కు జాతీయ స్థాయి ఎంపిక కాగా ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బి టు బి ఇన్ఫర్మేషన్ మీడియా టెలి కమ్యూనికేషన్ సెక్రటరీ సుమిత్ జోషి అవార్డులను చైర్మన్ తడక రమేష్ సీఈవో సీత శ్రీనివాస్ అందుకున్నారు ఈ సందర్భంగా వారు తెలిపారు. ఖాతాదారులకు అత్యున్నతమైన సాంకేతికపరమైన సేవలుఅందిస్తూ రాష్ట్రవ్యాప్తంగా అర్బన్ బ్యాంక్ 2025 నాటికి 22 శాఖ కార్యాలయం విస్తరింపజేసే దిశగా ముందుందని వారు తెలిపారు ఇందులో భాగంగా ఇప్పటికీ అర్బన్ బ్యాంక్ 236.54 కోట్ల డిపాజిట్లు సాధించడంతోపాటు 167.98 ఓట్ల రుణాలను అందించిందని వారు తెలిపారు. ఖాతాదారులకు అత్యంత నమ్మకంగా సేవలందిస్తూ అభివృద్ధి పథంలో అర్బన్ బ్యాంక్ ముందుందని వారు తెలిపారు. సహకరిస్తున్న ఖాతాదారులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.



# కాపుగల్లు గ్రామంలో పక్కాగా ఇళ్ల స్థలాలు అప్పగించాలి


### ఆర్డీఓ ఎమ్మార్వోలకు వినతి



**కోదాడ మే 26 (నవభూమి ప్రతినిధి) :**కోదాడ మండలం కాపుగల్లు గ్రామంలో పేద ప్రజలకు పక్కాగా ఇళ్ల స్థలాలు అప్పగించాలి అని నాయకులు వెలది పద్మావతి, బోస్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఆర్డీవో సూర్యనారాయణ, తాసిల్దార్ వాజిద్ అలీ లకు వినతిపత్రం అందించి మాట్లాడారు. ప్రభుత్వం గతంలో కాపుగల్లు గ్రామస్తులు కి పట్టాలు కూడా ఇచ్చిందని దానిలో చాలామంది గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. వారికి పక్కాగా ఇళ్ల స్థలాలు కేటాయించి. మౌలిక సదుపాయాలు అందించాలని కోరారు. గుడిసవసుల కోసం అనేక పోరాటాలు చేశామని తెలిపారు. తమ వైపు పెట్టిన కేసులకు హైకోర్టులో కూడా గెలిచామని తెలిపారు. అధికారులు ప్రభుత్వం స్పందించి పేద ప్రజలకు పక్కాగా ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పాలిట వరంసీఎం రిలీఫ్ ఫండ్

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి,మే26,నవభూమిన్యూస్ప్రతినిధి:**-కల్వకుర్తి మండలంతెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటు నందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల కల్వకుర్తి మండలం,తర్నికల్ గ్రామం రజియా బేగంఅనారోగ్యానికి గురి కావడం జరిగింది.వారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సోమవారం గోలి శ్రీనివాస్ రెడ్డిసహకారం తో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 12,500/-రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును రజియా బేగం గారి భర్త కల్వకుర్తి మండల మాజీ కో -ఆప్షన్ మెంబర్ రుక్నుద్దీను కి అందించారు.ఈ కార్యక్రమంలో టార్నికల్ మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు,దేవయ్య, పరశురాములు,కృష్ణయ్యా, నర్సింహా పాల్గొన్నారు.

# ఇనుగుర్తిలో బడిబాట కార్యక్రమం: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి



**మహబూబాబాద్ టౌన్ మే 27, నవభూమి ప్రతినిధి:** సోమవారం ఇనుగుర్తి కేంద్రంలో జరిగిన బడి బాట, పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో భాగంగా, బీసీ కాలనీ, వడ్డెర కాలనీ, బోయినీ బజార్ ప్రాంతాల్లో తల్లిదండ్రులను కలిసి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో సంభాషించి, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకు ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. స్పందించిన తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం బి. వీరన్న, ఎం. వేంకటేశ్వర చారి, సారంగపాణి, రేవతి, వైడూర్యం యాకన్న తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో ముఖ్యమైన అడుగుగా నిలిచింది.

# మృతుడు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సహాయం

**కల్వకుర్తి,మే 26,నవభూమి:**-కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన పెరుమాళ్ళ వెంకటయ్యఅనే భవన కార్మికుడు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.ఈ విషయాన్ని పంజుగుల బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్%ౌ%బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ మృతి కుటుంబానికి సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్,భవన కార్మిక సంఘం అధ్యక్షుడు భోజరాజు శ్రీనివాసులు,జంగయ్య,వార్డు సభ్యుడు వెంకటయ్య, పెరుమాళ్ల గోపాల్, రోడ్డ ప్రభాకర్ ,అంజి శ్యామ్,హరీష్,రమేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ సామాజిక వర్గం వైపే అధిష్టానం చూపు?


**◆ మండల అధ్యక్ష బారిలో బీసీ సామాజిక వర్గం నుండి నలుగురు ఆశావాహులు ◆ అధిష్టానం అంతిమ నిర్ణయం ఎవరి వైపు....?**


**మంగపేట, మే 26(నవభూమి ):**కాంగ్రెస్ పార్టీ జిల్లా వ్యాప్తంగా ఇటీవల చేపట్టిన సంస్థాగత ఎన్నికల్లో మండల అధ్యక్షుల స్థానాలు భర్తీ చేయడం కోసం ప్రకటించిన విషయం తెలిసినదే.. ఈ విషయంలో వివిధ మండలాల నుండి అధ్యక్షుడి స్థానం కోసం అధిష్టానం పెద్దలతో సంప్రదింపుల సందడి మొదలైంది. అదేవిధంగా మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష భారీలో వివిధ సామాజిక వర్గాల నుండి సుమారు 15 మంది పోటీదారులు బరిలో నిలిచారు. ఈ సందర్భంలోనే బీసీ సామాజిక వర్గానికే మండల అధ్యక్ష పదవి దక్కాలని పెద్ద ఎత్తున గ్రామాల నుండి నిరసనలు మొదలయ్యాయి. ఈ కోణంలో అధిష్టానం నిర్ణయం తీసుకుంటే మండల అధ్యక్ష భారీలో బీసీ సామాజిక వర్గం నుండి నలుగురు ఆశావాహులు బరిలో నిలిచారు. వీరిలో ముత్తినేని ఆదినారాయణ, చందర్లపాటి శ్రీనివాస్, కారుపోతుల నరసయ్య, పెద్ది నరసింహారావు లు బరిలో ఉన్నారు. బీసీ సామాజిక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని నాటి నుండి అధికారంలోకి వచ్చేంతవరకు నిరంతరం పార్టీకి వెన్నంటే ఉంటూ పార్టీ అధికారంలోకి రావడానికి నిరంతరం శ్రమించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవిని గత 30 సంవత్సరాల నుండి వివిధ సామాజిక వర్గానికి దక్కిందని ఈసారి మాత్రం కచ్చితంగా బీసీ సామాజిక వర్గానికే దక్కాలని పలువురు విజ్ఞప్తులు మేరకు అధిష్టానం కూడా బీసీ సామాజిక వర్గానికే మొగ్గు చూపుతోందని సమాచారం..? ఒకవేళ బీసీ సామాజిక వర్గానికి మండల అధ్యక్ష పదవి దక్కితే ఆ నలుగురు ఆశావాహులలో ఆస్థానం ముత్తినేని ఆదినారాయణ వైపే ఉన్నట్లు సమాచారం..?. ఎందుకంటే బీసీ సామాజిక వర్గం నుండి మొదటి నుండి పార్టీ లో క్రియాశీలకంగా ఉంటూ పార్టీకి వెన్నంటే ఉంటూ పార్టీ అభ్యున్నతికి తోడ్పడ్డారు కనుక వారికే ఈసారి అవకాశం దక్కేనట్లు సమాచారం.



# సమరానికి.... సమఉజ్జీలు ఏరి?

**◆ అయోమయంలో కార్యకర్తలు నాయకులు.. ◆ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పీఠం కాళీ...**







**కోదాడ మే25(నవభూమి ప్రతినిధి) :**రాష్ట్రంలో రాజకీయ వేడి పెరిగే వేళ, కోదాడ మండలంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కీలక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది.ప్రస్తుతం మండల అధ్యక్ష పదవి ఖాళీగా ఉండటం, పార్టీ కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గతంలో యర్రవరం గ్రామానికి చెందిన భాషబోయిన భాస్కర్ మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అయితే, అనూహ్యంగా ఆయన పదవీ విరమణ చేయగా, కాపుగల్లు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాసాని శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా నియమించారు. కానీ ఇటీవల ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరడంతో, మళ్లీ అధ్యక్ష పదవి ఖాళీ అయ్యింది. ప్రస్తుతం దొంతగాని అప్పారావు అధ్యక్ష పదవికి రేసులో ఉన్నప్పటికీ, పార్టీ అధిష్టానం నుంచి అధికారికంగా ఎటువంటి నిర్ణయం రాలేదు. ఈ పరిస్థితుల్లో, భవిష్యత్ ఎన్నికల్లో పార్టీ ఎలా పోటీ చేయగలదనే సందేహం కార్యకర్తల మధ్య చర్చనీయాంశంగా మారింది."ఒక మండల అధ్యక్షుడు లేకుండా పార్టీ వ్యవహారాలు ఎలా నడుస్తాయో అర్థం కావడం లేదు," అని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అధికార పార్టీ కోదాడమండల అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి సమన్వయంతో పటిష్టంగా ముందుకు సాగుతున్నాడు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో పటిష్టంగా బలపడుతున్న నేపథ్యంలో, బి ఆర్ ఎస్ పార్టీ పునర్వ్యవస్థీకరణ అవసరం మరింత కీలకమైంది. ఇదిలా ఉంటే కోదాడ నియోజకవర్గంలో గత ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మండల పరిధిలోని గుడిబండ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నిక చేసి దళిత బంధు పథకానికి వంద మందినీ ఎంపిక చేశారు. ఇదిలా ఉంటే పోటాపోటీగా కాంగ్రెస్ ప్రభుత్వం అదే గ్రామాన్ని ఇందిరమ్మ ఇండ్ల కు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఎన్నికలకు సై అన్నట్లుగా వ్యవహరిస్తుంది. ఈ విధంగా నియోజకవర్గంలో రాజకీయాలు కొనసాగుతున్నాయి.ఇదే కొనసాగితే, కోదాడ మండలంలో బిఆర్ఎస్ పార్టీ కి తలెత్తే సంక్షోభం, ప్రత్యర్థి పార్టీలకు అనుకూలంగా మారే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మండల నాయకత్వంపై స్పష్టత తీసుకురావాలని, నియోజకవర్గ స్థాయి నాయకులకు కార్యకర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### రైతుల సంక్షేమమే ధ్యేయంగా

# కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది

**◆ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా ◆ జూన్ నెలాఖరిలోగా పిల్లాయిపల్లి కాలువ ద్వారా నీటిని విడుదల చేస్తాం**
**◆ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మే 26 :**పిల్లాయిపల్లి, భునాది గాని , ధర్మారెడ్డి పల్లి సాగునీటి కాలువలను పూర్తి చేసి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.మండలంలో సోమవారం జగత్ పల్లి నుండి నారాయణగిరి వరకు పిల్లాయిపల్లి కాలువ పనుల మరమ్మత్తు కార్యక్రమాన్ని ఆయన ఇరిగేషన్ అధికారులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా. పిలాయి కాలువ శివారులో నుండి కాలువను ఆయన నడుచుకుంటూ , బైక్ పై తిరుగుతూ సందర్శించారు. ఈ సందర్భంగా కాలువ లోతు ,వెడల్పుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా ఆయన కాలువలో చేపట్టాల్సిన పనులు మరియు ల్యాండ్ఆక్టివేషన్ పై వివరాలను తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది ఏళ్లలో బీఆర్ఎస్ పాలనలో చేయలేని సాగునీటి కాలువల పనులు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పూర్తి స్థాయిలో చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు.పిల్లాయిపల్లి పునాది గాని ధర్మారెడ్డి పల్లి కాలువల కోసం ప్రభుత్వం 480 కోట్లను కేటాయించడంతోపాటు పనులను చేపట్టడం గొప్ప విషయమని ఆయన తెలిపారు. ఇందులోనే భాగంగా పిల్లాయిపల్లి కాలువ పనులను చేపట్టడం జరిగిందని ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో 66 కిలోమీటర్లు పిల్లయిపల్లి కాలువలు సుమారు 55 కోట్లు రూపాయలతో 55 స్ట్రక్చర్ల పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని ఇందులో భాగంగా ఇప్పటికీ కాలువ నీటిని ఆపేసామని ఆయన అన్నారు. కాగా కాలువపై సుమారు 67 స్ట్రక్చర్ తో పాటు 28 డిస్ట్రిబ్యూటర్లను ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఉందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే పిల్లాయిపల్లి కాలువ పోచంపల్లి మండలం నుండి మునుగోడు మండల మండలం వరకు కాలువ సాగే విధంగా వెడల్పు చేసే కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా జగత్ , నారాయణగిరి దగ్గర సుమారు 60 ఫీట్ల లోతులో కాలువ తీయడం జరిగిందని కాగా రానురాను కాలువ 10 మీటర్ల వెడల్పే ఉండడంతో కాలువ ద్వారా నీరు వెళ్లలేని పరిస్థితి ఉందని ఆయన తెలిపారు.కాగా మూడు కిలోమీటర్ల 15 మీటర్ల వెడల్పుతో కాలువ వెడల్పు చేసే కార్యక్రమాన్ని చేపట్టామని దీనికోసం సుమారు 50 ఫీట్ల వెడల్పుగా కాల్వను విస్తరిస్తున్నామని ఇందులో పనులను త్వరగా చేపట్టి జూన్ నెలాఖరిలోగా రైతులకు నీరు అందించే లక్ష్యంగా పనులనుపూర్తి చేసే విధంగా అధికారులను ఆదేశించామని తెలిపారు. గతంలో మాదిరిగా కాలువ పనులను పెండింగ్లో పెట్టకుండా విడుదలవారీగా పూర్తిస్థాయి నీ కాలువ నిర్మించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని దీనికి రైతులందరూ సహకరించాలని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఇరిగేషన్ ఈ .ఈ మనోహర్, డి.ఈ కృష్ణారెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి, ఏ డి.ఈ పద్మ, జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్, సామ మధుసూదన్ రెడ్డి, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామామోహన్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మరి నరసింహారెడ్డి,మండల నాయకులు పకీరు మల్లారెడ్డి, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, పడమటి భూపాల్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అని రెడ్డి జగన్ రెడ్డి, కాసుల అంజయ్య గౌడ్ ,చింతల శ్రీశైలం, ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాస్, బోదాసు చిన్న ఈదయ్య, పిల్లాయిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు భూషణ్ గౌడ్, నాయకులు కందడి యాదిరెడ్డి, దాసరి నరసింహ, పడాల సతీష్ చారి, తోట బాబు, బండారు ప్రకాష్ రెడ్డి ఆకుల వెంకటేష్, అంజయ్య గౌడ్, సంజీవరెడ్డి, యాదిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# వికలాంగుల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొబ్బిలి రాజు గౌడ్

**మహాముత్తారం మే26 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గా జిల్లాలోని మహాముత్తారం మండలం సింగారం గ్రామానికి చెందిన బొబ్బిలి రాజు గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ -సందర్భంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన బొబ్బిలి రాజు గౌడ్ మాట్లాడుతూ.. మారుమూల గ్రామంలో ఉండే తనని గుర్తించి తనపై నమ్మకంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఆయన తనపై రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాని త్వరలో రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.



# మున్సిపాల్టీ ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ పనులను వెంటనే పూర్తి చేయాలి

### జస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా జిల్లాకన్వీనర్ కన్నారపు పర్సరాములు



**జనగామ నవభూమి ప్రతినిధి మే 26 :**పట్టణ ప్రజల సౌకర్యార్థం మేరకు మున్సిపాలిటీలోని ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ నిర్మాణం పనులను వెంటనేపూర్తి చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరెట్లోని ప్రజావాణిలో జిల్లా కలెక్టర్కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందనీజస్టిస్ మూమెంట్ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్ కన్నారపు.పర్శరాములు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజల సౌకర్యార్థం కొరకు జిల్లా కేంద్రంలోని దయానిలయం హాస్టల్ పక్కన ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్ నిర్మాణం పనులు నిలిచి పోయినాయన్నారు.దాంతో శిధిలావస్థలోకి కురుకు పోయినదని అది నిరుపయో%శీ%గా ఉన్నదన్నారు.అక్కడ అసాంఘిక కార్య క్రమాలకు అడ్డగా మారిపోయిందని,కుక్కలు పందులు కోతులు పిల్లులు పందికొక్కులు ఎలుకలు అనేక రకాల జంతువులు స్వైర విహారం చేస్తున్నాయన్నారు. అదేవిధంగా ప్రజల సొమ్ము వృధాఅవుతున్నదని అక్కడ ఉన్నటువంటి మార్కెట్ నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ను చెల్లాచెదురు చేస్తూ చిల్లర ముక్కలుగా నిర్మాణాలను పగులగొడుతూ చెల్లాచెదురు చేస్తున్నారనిగుర్తు చేస్తున్నారు. కాబట్టి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ పట్టణ ప్రజలపై ప్రత్యేక దృష్టిపెట్టి ఇంటిగ్రేటెడ్ మోడల్ మార్కెట్కు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేసి అసాంఘిక శక్తులపై అల్లరి మూకలపై చర్యలు తీసుకొని అతిత్వరలో ప్రజలకు అందుబాటులోకి, తేవాలని జస్టిస్మూమెంట్ ఆఫ్ ఇండియా జిల్లా కన్వీనర్ కన్నారపుపర్స రాముల ,విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రమాదకరంగా మారిన గుంత వాహనదారులకు తప్పని తిప్పలు

### పట్టించుకోని అధికారులు



**పెన్‌పహాడ్, ప్రతినిధిమే 26( నవభూమి )** :సూర్యాపేట - గరిడేపల్లి ప్రధాన రహదారిలోని పెన్ పహాడ్ మండల కేంద్రం వద్ద రోడ్డు మధ్యలో ఏర్పడిన భారీ గుంతలు వాహనదారులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నాయి. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి మధ్యలో గుంతలు ఉండడంతో అటుగా వెళ్లే వాహనదారులు భయంభయంగా వెళ్ళే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో అయితే తమ కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయని, ఈ గుంతతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నామని నిత్యం అటుగా వెళ్లే వాహనదారులతో పాటు పరీక్షల కొరకు జిల్లా కేంద్రానికి వెళ్లే విద్యార్థులు చెబుతున్నారు.అయితే ఈ గుంత సమస్య గత కొన్ని నెలలుగా ఇలాగే ఉంటున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు కేవలం మట్టి పోసి తాత్కాలికంగా మరమ్మత్తులు చేస్తున్నారే తప్పితే పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణం చేయడం లేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి రోడ్డు పై ఇబ్బందికరంగా మారిన గుంతలు పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు. గుంతలో నీరు నిల్వ ఉండడంతో దోమలు, ఈగలు చేరి వ్యాధులు తమకు ప్రబలే అవకాశం ఉందని, గుంతలు పడిన రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని స్థానికులు వేడుకుంటున్నారు.

# ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించాలి



**టేకులపల్లి మే 26 నవభూమి ప్రతినిధి:** రైతులకు సకాలంలో ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందించాలని డిమాండ్ చేస్తూ అఖిలభారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఉప్పర బోయిన రామ్మూర్తి, కొమరం సత్యనారాయణ మాట్లాడుతూ మార్కెట్లోకి నకిలీ విత్తనాలు రాకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని, రెండు లక్షల రుణమాఫీ, రైతుబంధు, పోడు భూములకు పట్టాలు తక్షణం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ముత్తయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుర్ర బుచ్చమ్మ, మంగ, వెంకటమ్మ, రమ, మౌనిక, శ్రీను, వెంకన్న, ధనుంజయ, సుమన్, గుగ్గిల పాపారావు పాల్గొన్నారు.

# ఉప్పలట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

**కల్వకుర్తి మే26నవభూమి:**-రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు అందజేత ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి రామస్వామి యాదయ్య శేఖర్ విజయ్ శేఖర్ కృష్ణయ్య భగవాన్ శ్రీశైలం రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ




**భూపాలపల్లి/ములుగు మే 26 నవభూమి:** ములుగు జిల్లా కేంద్రంలో ఆపరేషన్ కాగర్ కు వ్యతిరేకంగా రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ నుండీ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. బస్సు స్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం కలెక్టర్ కు మెమోరాండం అందించారు.రైతుకూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మండల యుగేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో అరుణోదయ ఛైర్మెన్ విమలక్క, రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పట్లోళ్ల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మోకాళ్ళ సమ్మన్నా, ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు వై. మల్లేష్, అరుణోదయ ప్రధాన కార్యదర్శి పోతుల రమేష్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ప్రతాప్ రెడ్డి, కేంద్రం నాయకులు ప్రసాదన్న, తెలంగాణ రైతుకూలీ సంఘం నాయకులు కేమ్మిడి ఉప్పలయ్య, ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ మల్లేష్, ములుగు జిల్లా జేఏసీ కన్వీనర్ ముంజల బిక్షపతి గౌడ్, హెచ్ఆర్ఎఫ్ భూపాలపల్లి కన్వీనర్ కర్ణటకపు సమ్మయ్య,తెలంగాణవిద్య వంతుల వేదిక కన్వీనర్ రాదండీ దేవేందర్, తుడం దెబ్బ నాయకులు కోడెం వెంకటేశ్వర్లు, ముక్తి రాజు, వరంగల్ జిల్లా రైతుకూలీ సంఘం నాయకులు బిక్కినేని రామారావు, సిహెచ్ నరేందర్, సిహెచ్ వెంకటేశ్వర్లు, పి డి ఎస్ యు నాయకులు కనకం పవన్, వడ్డెపెల్లి దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు పులిహెూర,పండ్ల పంపిణీ



**కాటారం,మే 26 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న అథ్లెటిక్ క్రీడా శిబిరంలో సోమవారం రోజు జిల్లా స్థాయి జూనియర్,సబ్ జూనియర్ అథ్లెటిక్ క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు ఐటి,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు క్రీడా విద్యార్థులకు కాటారం మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యం లో క్రీడాకారులకు పులిహెూర, వాటర్ బాటిల్స్, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు మంచి ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, జిల్లాతో పాటు ఈ ప్రాంత మంత్రి శ్రీధర్ బాబు కు కూడా మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, మాచర్ల (మిషన్) రాజయ్య,పున్నం రమేష్,గంట దేవదాసు,మద్ది సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సిటీ స్కాన్ ఇన్స్టాల్ టీఎస్ఐఎండిసీతో గ్రీన్ సిగ్నల్

### పాత మిషన్ని తొలిగించేందుకు బయో మెడికల్ ఇంజనీరింగ్ కమిటీ ఆమోదం: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వెల్లడి



**జనగామ నవభూమి ప్రతినిధి మే 26** :సిటీస్కాన్ ఇన్స్టాల్ టీఎస్ఐఎండిసితో గ్రీన్ సిగ్నల్ అని మరో 15 రోజుల్లో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కొత్త సిటీ స్కాన్ ఇన్స్టాల్ ప్రక్రియ పూర్తి అవుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సోమవార%శీ% తెలిపారు.ఈఆర్బిఐఎస్ కంపెనీకి సంబందించిన కొత్త సిటీ స్కాన్ మంజూరు అయినప్పటికీ పాత స్కాన్ మిషన్ ఎలా పడితే అలా తొలగించి పక్కన పెట్టడం వల్ల ఆసుపత్రిలో ఉన్నవారికీ రెడీయేషన్ ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఇన్ని రోజులు కొత్త మిషన్ ని ఇన్స్టాల్ చేయ లేదన్నారు బయోమెడికల్ ఇంజనీరింగ్ కమిటీ ఆసుపత్రిని సందర్శించి.కొత్త మిషన్ ఏర్పాటుకి సంబందించిన అంశాలను పరిశీలించి పాత మిషన్నుజాగ్రత్తగాఎలాంటి రెడీయేషన్ ఇబ్బందులు తలేత్తకుండ తొలగించాలన్నారు.టీఎస్ఎంఐడీసీకి రిపోర్ట్ ఇచ్చిన అనంతరం.గత వారం పాత మిషన్ తొలిగించి కొత్త ది ఇన్స్టాల్ చేసేందుకు అనుమతి లభించిందన్నారు..ఈప్రక్రియ నేటి నుండే మొదలు అవుతుందని కలెక్టర్ తెలిపారు ఈప్రక్రియ పూర్తి అవ్వడానికి 15 రోజులు పడుతుందని ఆతర్వాత నిరుపేద రోగులకు సిటీ స్కాన్ సేవలుఅందుబాటులో వస్తాయని కలెక్టర్ తెలిపారు.


## తాళ్లగడ్డ కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు



**మిర్యాలగూడ నవభూమి, మే 26:-** నిరుపేదలు నివసించే తాళ్ళగడ్డలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం తాళ్ళగడ్డలో ఎస్కే.షమీమ్ అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాలామంది నిరుపేదలు రోజువారి కూలి చేసుకొని వారికి జీవనం కొనసాగిస్తున్న సందర్భంలో తక్కువ ధరకే తాళగడ్డలో ఇళ్ల స్థలాలు వస్తున్నాయని ఆనాడు చాలామంది కొనుగోలు చేశారన్నారు. ఇండ్ల నిర్మాణాలు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. అలాంటి వారిని చెరువు శిఖం కింద ఉన్నాయని వీటిని తొలగించాలని అధికారులు వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. స్వయంగా అధికారులు ఇక్కడికి వచ్చి అక్కడ నిర్మాణం చేసుకున్న ప్రజల స్థితిగతులను పూనరాలోచించి కబ్జాలో ఉన్నవారికి బే షరతుగా ఇండ్ల పట్టాలి ఇచ్చి ఆ అమాయక ప్రజలను ఆదుకోవాలని వారన్నారు కొంతమంది వ్యక్తిగత లాభాల కోసం అమాయక ప్రజలను బలి చేస్తున్నారు అలాంటి వారిని ప్రభుత్వ అధికారులు దగ్గరికి రానివ్వకుండా చేయాలని కోరారు. ప్రజలకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమావేశంలో భారత జాతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి ఎర్రబోతు పద్మ, సమాఖ్య టౌన్ కార్యదర్శి వర్కింగ్ ప్రెసిడెంట్ అంజమ్మ, శ్రీనివాస్రెడ్డి, ముత్తులింగం, సులోచన, వనిత, పర్వీన్, హగ్గు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తున్న అధికారులు



**మిర్యాలగూడ నవభూమి, మే 26:-** స్థానిక సంస్థలకు త్వరలో ఎన్నికలు నిర్వహించేందుకు క్షేత్ర స్థాయిలో అధికారులు కసరత్తులు ప్రారంభించారు. అధికారుల కదలికలు చూస్తే ఎన్నికలకు రంగం సిద్ధవుతుందనే విధంగా ఉంది. గ్రామపంచాయతీల వార్డుల విభజన, ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఏర్పాట్లు చేయడం ఎన్నికలకు ప్రభుత్వం వెళ్లనుందా అనేది అర్థమవుతుంది. అదేవిధంగా పట్టణ, నగర పరిధిల్లో 30 మున్సిపాలిటీల్లో వార్డుల పునర్విభజన, గ్రామాల విలీనం ప్రక్రియ ప్రారంభించేందుకు రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ టికె.శ్రీదేవి ఆయా మున్సిపాలిటీలకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ ఈ నెల 20న ఆదేశాలు జారీ చేశారు. ఆదేశాల్లోనీ సబ్జెక్టులో మున్సిపల్ ఎన్నికలు -2025గా పేర్కొనడంతో ఎన్నికలు నిర్వహించనున్నారన్న సంకేతాలు వస్తున్నాయి. అదిగాక జూన్ 2 నుండి మున్సిపాలిటీల్లో వంద రోజుల కార్యక్రమం ప్రారంభించనుండటం అందులో పట్టణాభివృద్ధి సంబంధిత అంశాలు ఉండటం గమనార్హం.

### ముగిసిన సరస్వతి పుష్కరాలు

# చివరి రోజు భక్తుల రద్దీ







**కాటారం,మే 26 నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలు సోమవారం రాత్రి హారతి కార్యక్రమం తో ముగిశాయి.చివరి రోజు సోమవారం రోజున భక్తుల రద్దీ అధికంగా ఉంది.తేది.15/05/2025 రోజున ప్రారంభమైన సరస్వతి పుష్కరాలు తేది.26/05/2025 వరకు 12 రోజులు అంగరంగ వైభవంగా జరిగాయి.ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఇక్కడే ఉంటూ ప్రతి రోజూ పుష్కరాలను పర్య వేక్షిస్తూ,అధికారులకు సూచనలు చేస్తూ సరస్వతి పుష్కరాలను విజయవంతం అయ్యేలా కృషి చేసారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే లు ప్రతి రోజూ బైక్ పై,పడవలలో, కాలి నడకతో తిరుగుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పలు శాఖల అధికారులను ఆదేశిస్తూ పుష్కరాలను విజయవంతం చేసారు. ట్రాఫిక్ జామ్ విషయంలో కూడా పోలీస్ అధికారులు నానా తిప్పలు పడ్డారు.చిదురు మోదురు సంఘటనలు మినహా సరస్వతి పుష్కరాలు విజయవంతంగా ముగిశాయి.పలు సేవా సంస్థలు పుష్కర భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించి లక్షల మంది భక్తులకు భోజన సదుపాయం కల్పించారు.అన్ని శాఖల అధికారులు సమిష్టిగా,సమన్వయంతో పని చేసారు. శని,ఆదివారాలు మాత్రం ట్రాఫిక్ జామ్ కావడంతో భక్తులు చాలా ఇబ్బందులు పడ్డారు. అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి రోజుకు రెండు లక్షల మంది భక్తులు త్రివేణి సంగమంలో పవిత్ర స్నానాలు ఆచరించారు అధికారులు అంచనా వేశారు. దేవాలయంలో కూడా దర్శనానికి భక్తులకు ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా దేవాలయ అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.రవాణా విషయంలో ఆర్టీసీ ప్రతి డిపో నుండి బస్ లను నడిపి భక్తులకు రవాణా సౌకర్యం కల్పించారు. సింగరేణి సంస్థ ఆద్వర్యంలో కూడా కొత్త బస్ స్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు ఉచిత బస్ సౌకర్యం కల్పించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా చేసారు.ఈ సరస్వతి పుష్కరాలలో ఎంపీ ల,ఎమ్మెల్యేలు,సెలబ్రిటీలు,గవర్నర్ లు,రాష్ట్ర,జిల్లా అధికారులు,పలు రాజకీయ పార్టీల నాయకులు, కేంద్ర మంత్రులు,రాష్ట్ర మంత్రులు,పలు శాఖల అధికారులు,వివిధ రాష్ట్రాల నుండి భక్తులు పుష్కర స్నానం ఆచరించి,శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు.

## టీజేఎఫ్ రజతోత్సవ సభలను విజయవంతం చేయాలి

### జిల్లా అధ్యక్షుడు గుండగోని




**మిర్యాలగూడ నవభూమి, మే 26:-** ఈనెల 31న హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహించనున్న టీజేఎఫ్ రజతోత్సవ సభలను విజయవంతం చేద్దామని టీయూడబ్ల్యూజే (హెచ్-143) జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎంపిడిఒ కార్యాలయ హాలులో యూనియన్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమ సంస్థగా టీజేఎఫ్ కీలకపాత్ర పోషించిందన్నారు. రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అన్నెబోయిన మట్టయ్య మాట్లాడుతూ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ ఛైర్మన్ అల్లం నారాయణ నేతృత్వంలో ఏర్పడిన తెలంగాణ జర్నలిస్టుల ఫోరం అన్ని రాజకీయ పార్టీల నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చి బలమైన ఉద్యమాన్ని నిర్మించి, గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాటాలు కొనసాగించిందన్నారు. నాటి పోరాట ఘట్టాలు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయని వివరించారు. జలవిహార్ లో నిర్వహించనున్న జర్నలిస్టుల జాతరకు అధిక సంఖ్యలో జర్నలిస్టులు తరలివచ్చి రజతోత్సవ సభలను విజయవంతం చేయాలని కోరారు. రజతోత్సవ మహాసభ పోస్టర్ ను ఆవిష్కరించారు. సమావేశంలో టీయూడబ్ల్యూజే (హెచ్-143) మిర్యాలగూడ నియోజకవర్గ కమిటీ, మిర్యాలగూడ పట్టణ, మండల కమిటీ నూతన కార్యవర్గాలను ప్రకటించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజుపల్లి వీరస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి దండ భాస్కర్, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి మల్లె నాగిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు విరగని లక్ష్మీనారాయణ, బొంగరాల మట్టయ్య పాల్గొన్నారు. టీయూడబ్ల్యూజే హెచ్-143 మిర్యాలగూడ నియోజకవర్గ నూతగౌరవ అధ్యక్షులుగా వల్లాల వేణు, లీగల్ అడ్వైజర్లుగా బి. వేణుగోపాల్ రారావు, జె. శ్రీనివాస్,అధ్యక్షులుగా జంగా లక్ష్మణ్ యాదవ్, ఉపాధ్యక్షులుగా దైద రవిందర్, కుంచం వెంకట్, ఎం. రామానుజాచారి, ప్రధాన కార్యదర్శిగా కోయ సునీల్, సహాయ కార్యదర్శులుగా మంద లక్ష్మణ్ ,కాట్రాజ్ అశోక్, దైద వెంకటేశ్వర్లు, బొంగర్ల సైదులు, కోశాధికారిగా ఎం. రామకృష్ణ, కార్యవర్గ సభ్యులుగా కొలిపాక నాగేందర్, పుట్టల నగేష్, జెర్రిపోతుల ప్రసాద్, కందుకూరి సుదర్శన్, చిట్యాల సురేందర్, ములుకూరి వినయ్, దైద నాగరాజు, శీలం వినయ్, ఎన్నికయ్యారు. మిర్యాలగూడ టౌన్, మండల కమిటీ ఎన్నికగౌరవ అధ్యక్షులుగా ఎంఎన్.రెడ్డి, అధ్యక్షునిగా ధనావత్ రమేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా కందుకూరి సుదర్శన్. ఎస్డి రోషన్, ప్రధాన కార్యదర్శిగా నడ్డి. శివకృష్ణ, సహాయ కార్యదర్శులుగా పరకాల సురేష్, ఇండ్ల గణేష్ (లోకల్ కేబుల్), కోశాధికారిగా కడియం కరుణాకర్, కార్యవర్గ సభ్యులుగా తిరందాసు విష్ణు, పగడాల నగేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు నూతన కార్యవర్గాన్ని శాలువాలతో సత్కరించి అభినందించారు.

## ఓ యువత మేలుకో..గంజాయి మానుకో

◆ బూర్గంపాడు మండలంలో మాదకద్రవ్యాల మత్తులో యువత





**బూర్గంపాడు మే 26 నవభూమి:**బూర్గంపాడు మండల పరిధిలో రోజురోజుకు యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నట్టు తెలుస్తుంది. చిన్న వయసులోనే యువతలో మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క పరిణామాలు భవిష్యత్ తరానికి చాలా ముప్పు వాటిల్లుతుంది. విద్యా పరమైన ఇబ్బందులు, ఆరోగ్య సంబంధిత సమస్యలు, మానసిక సమస్యలు తోటి వారితో సంబంధాలు, కుటుంబాల్లో సహవాసము లేకపోవడం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. మాదకద్రవ్యాల ప్రభావం సమాజంపైమాదకద్రవ్య దుర్వినియోగం వలన యువత చెడు మార్గంలో వెళ్లే అవకాశం చాలా వరకు ఉన్నాయి. దొంగతనం అక్రమ రవాణా హింస వంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొని వారి పతనాన్ని కొనసాగించడానికి కారణం అవుతారు. వీటి వలన తమ భవిష్యత్తును నష్టం చేసుకుంటున్నారు.యువత మాదక ద్రవ్యాలను ఎందుకు ఉపయోగిస్తున్నారు.కొంతమేరకు తల్లిదండ్రుల ప్రభావం వారిపై పడే అవకాశం ఉంటుంది. తల్లిదండ్రులు గొడవలు పడటం అక్రమ సంబంధాలు గురికావడం, విడాకులు వంటి పరిస్థితులను ఎదురుకోవడానికి మరియు చెడు సహవాసాలు వీటి వలన యువత మత్తు పదార్థాలకు అలవాటుపడే అవకాశం ఉంది. యుక్త వయసు పిల్లలలో విపరీతమైన ఉత్సాహం ఉంటుంది. పలు రకాల స్నేహాలు చేయాలని వారి మనసు అరాటపడుతుంది. అప్పుడు వారు మత్తు పదార్థాల ప్రభావంలో పడే అవకాశం మరియు వాటి వైపు నడిపించే ప్రమాదం ఉంది. మొదటిగా సరదాగా ప్రారంభమై అది తరువాత వ్యసనంగా మారుతుంది. ఈ మత్తు పదార్థాలను సేవించడం ద్వారా తరువాత హుషారుగా ఉత్తేజంగా ఉన్నట్టు అనిపిస్తుంది. అది కొద్దిసేపు వరకే ఉంటుంది. దానితో మళ్లీ మళ్లీ మత్తు పదార్థాలను తీసుకోవాలనిపిస్తుంది. ఇలా క్రమంగా ఒక వ్యక్తి వాటికి బానిసగా అయిపోతుంటాడు. దానివల్ల ఆరోగ్య ఆర్థిక సమస్యలు వస్తాయి. చివరకు మాదకద్రవ్య పదార్థాల వలన వారి జీవితాన్ని వారే నాశనము చేసుకుంటున్నారు. వీటిని అరికట్టాలి అంటే సమాజంలో అందరిపై బాధ్యత ఉంటుంది. యువత భవిష్యత్తు ఉద్దేశించి మాదకద్రవ్యాలపై మత్తుపదార్థాలపై యువకులకు అవగాహన సదస్సు లాంటిది పోలీస్ వారు ఏర్పాటు చేసి యువతను చెడు మార్గంలో వెళ్లకుండా వెళ్లే అవకాశం కొంతమేరకు ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉంది అంటారు అందరూ... కాబట్టి ఆ యువతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. యువత చెడు వైపు వెళ్లకుండా చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా బానిస కాకుండా చూడాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులకు స్నేహితులకు అందరికీ ఉంటుంది. దేశం బాగుండాలి అంటే యువత సక్రమమైన మార్గంలో నడవాలి. ఓ యువత మేలుకో, నీ జీవిత ప్రయాణం ఎక్కడికి వెళుతుందో తెలుసుకో, నీ జీవితం నీ చేతిలోనే ఉంది. మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకుంటావో వాటి నుంచి విడిపించబడి జీవితాన్ని బంగారు బాటలో నడిపించుకుంటావో ఆలోచించుకో ఓ యువత.


## వైఎన్ఎస్ఏ సర్టిఫికెట్ అందుకున్న సుగుణారావు



**కొత్తగూడెం మే 26 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి జిల్లాలో ఆక్యుపంచర్, ఆక్యుప్రెషర్ సైన్స్ డ్రగ్లెస్ థెరపీలో హీలర్ గా అంచలంచలుగా ఎదుగుతున్న హెచ్ఆర్ జి. సుగుణారావు వై.ఎన్.ఎస్.ఏ కోర్సు పూర్తి చేసి మరో సర్టిఫికెట్ ని అందుకున్నాడు. ఆదివారం సాయంత్రం హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో జరిగిన ప్రకృతి ఆరోగ్య మహాసభలలో ఈ సర్టిఫికెట్ను అందుకున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం నిర్వాహకుడు, తూమాట్ల వెంకన్న ఆధ్వర్యంలో ప్రముఖ ట్రైనర్ డాక్టర్ ఎస్ చెన్న అప్పారావు నేచురల్ హీలింగ్ సెంటర్ ద్వారా యమమోటో న్యూ స్కాల్ ఆక్యూపంచర్( వై ఎన్ ఎస్ ఏ) బేసిక్ అండ్ అడ్వాన్స్ కోర్సులు పూర్తిచేసి ఈ సర్టిఫికెట్ ను డా.అనిల్ కుమార్, డా.ఆరూరి సుధాకర్, పర్యావరణవేత్త పద్మా రెడ్డి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కొండా నాగేశ్వరరావు, ఎం. నరసయ్య, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, అర్జున్ రావుల చేతుల మీదుగా సర్టిఫికెట్ ను అందుకున్నాడు. కాగా ఆయన్ను కొత్తగూడెంలోనే ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు ప్రముఖ కవి జయరాజు, సభ్యులు డా.బి. కృష్ణయ్య, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, మహమ్మద్ ముస్తఫా, సింగరేణి ఏజీఎం గోనే శ్రీకాంత్, కె హెచ్ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు తుమ్మలపల్లి ప్రసాద్, ప్రముఖ సింగర్ వెంకట ముత్యం లు అభినందించారు.

## నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్







**మిర్యాలగూడ నవభూమి మే 26:-** మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఐఏఎస్ అధికారి నారాయణ అమిత్ కు స్థానిక సంస్థల ఇన్చార్జ్ నల్లగొండ జిల్లా ఆదనపు కలెక్టర్ గా బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు.కాగా సెలవు నుండి తిరిగి వచ్చిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ సోమవారం రెవిన్యూ అదనపు కలెక్టర్ గా విధులలో చేరారు. ఇప్పటివరకు రెవెన్యూ అదనపు కలెక్టర్ గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ ఇంచార్జి బాధ్యతల నుండి వైదొలగారు. అదేవిధంగా జిల్లాలోని 7 మునిసిపాలిటీలకు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టనున్నారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ జిల్లా కలెక్టర్ త్రిపాఠికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ అమిత్ కు మిర్యాలగూడ, నల్ములగొండ న్సిపల్ కమిషనర్లు ఎండీ.యూసుఫ్, అహ్మద్ లు శు భాకాంక్షలు తెలిపారు.

## ఆకట్టుకున్న ఎన్టీఆర్ సినీ స్వరాభిషేకం



**మిర్యాలగూడ నవభూమి, మే 26:-** మిర్యాలగూడ కళావేదిక ఆధ్వర్యంలో సోమవారం స్థానిక మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపులోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నటసార్వభౌముడు ఎన్టీఆర్ జయంతి మే 28ని పురస్కరించుకొని నిర్వహించిన సినీ స్వరా భిషేకం కళాభిమానులను ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మిర్యాలగూడ కళావేదిక సభ్యులు మాట్లాడుతూ సాంఘిక, పౌరాణిక సినిమాలలో అనేక పాత్రల ద్వారా ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని ముఖ్యంగా పౌరాణిక సినిమాలలో రాముడుగా భీముడుగా కృష్ణుడుగా కర్ణుడుగా అనేక పాత్రలు తన నట విశ్వరూపానికి నిదర్శనమని ప్రతి సంవత్సరం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా మిర్యాలగూడ కళావేదిక ఆధ్వర్యంలో స్వరాభిషేకం నిర్వహించడం జరుగుతుందని గొప్ప కళాకారులను స్మరించుకోవడమే కళావేదిక ఉద్దేశమని అన్నారు. స్థానిక గాయనీ, గాయకులు ఏలే సత్యనారాయణ, ఎం.సత్యనారాయణచారి, జె. శ్రీనివాసచారి, కందుకూరి సుదర్శన్, గుంటోజు సత్యనారాయణచారి, కే.శ్రీనివాస్, ఆర్వి.ప్రతాప్, ఎస్ సత్యనారాయణ, ఆదిమల్ల ఎల్లయ్య, శేఖర్, సరస్వతి, అండాలు, వి.నాగమణి, మైథిలి, యం.నాగమణి ఎన్టీఆర్ నటించిన చిత్రాల్లోని పాటలు పాడి సభికులను అలరించారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ పాలకవర్గం జి. సాయిలు, మందడి లక్ష్మమ్మ, మాధవరావు, రవీందర్, జనార్ధన్, ఉమాకర్రెడ్డి సైదులు, వెంకటాచార్యులు పాల్గొన్నారు.

## మాస్‌లైన్ ఆందోళన ఫలితంగా ఏజెన్సీకి ఆర్టీసీ బస్సు

### మిగతా అన్ని గ్రామాలకు బస్సులు నడపాలి

### మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ




**ఇల్లెందు రూరల్ మే 26 నవభూమి ప్రతినిధి:**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ సంస్థ ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఆధ్వర్యంలో పల్లెలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని దశలవారీగా ఆందోళన నిర్వహించడం జరిగింది. మాస్ లైన్ అనుబంధ సంస్థ ఉద్యమ ఫలితంగా నేడు ఏజెన్సీలోకి ఆర్టీసీ సౌకర్యం కలిగిందని ఆ పార్టీ నేతలు సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ, నాయిని రాజు, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి) జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ షావలి, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఎదలపల్లి సావిత్రి, ప్రగతిశీల యువజన సంఘం కార్యదర్శి వాంకుడోతు అజయ్, జిల్లా అధ్యక్షులు ధరావతు దేవ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గుండాల మండలంలోని విసిరి వేయబడ్డ శెట్టిపల్లి గ్రామానికి సోమవారం ఆర్టీసీ బస్సు వెళ్లడంతోటి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని వారి పేర్కొన్నారు. ఇంకా ధర్మాపురం, ధర్మారం తండా, మాదారం చీమలపాడు, రాగభోయినగూడెం, ఎల్లన్న నగర్, ఇంకా తదితరి గ్రామాలకు పల్లె వెలుగు బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని వారి డిమాండ్ చేశారు. లేని పక్షంలో మరల ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు.



నవభూమి
www.navabhoomi.in
9 హైదరాబాద్ మంగళవారం 27,మే, 2025

# ఆర్డీవో ,ఎంఆర్ఓలకు ఎస్సీ కాలనీవాసుల వినతిపత్రం



**కోదాడ మే26(నవభూమి ప్రతినిధి) :**మున్సిపల్ పరిధిలోని తమ్మర బండ పాలెం ఎస్సీ కాలనీవాసులు సోమవారం కోదాడ ఆర్డిఓ ఎమ్మార్వోలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీవాసులు మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం నాటి ప్రభుత్వం తమ్మర గ్రామదళితుల కోసం రెవిన్యూ సర్వేనెంబర్ 446/అ2/3 లో 9 ఎకరాల 24 గంటల భూమిని ఇళ్ల స్థలాలకు ఇళ్లు నిర్మించేందుకు కొనుగోలు చేసిందని తెలిపారు అట్టి భూమిలో ఏడెకరాల చిల్లర భూమిలో ఇళ్లను నిర్మించి ఇళ్ల ప్లాట్లు ఇవ్వటం జరిగిందని దానిలో కొంత భూమి మిగలడంతో నాటి నుండి నేటి వరకు ఎస్సీ కాలనీ వాసులు పెంటదిబ్బలకు బహిర్ భూమికి గత 20 సంవత్సరాల నుండి వాడుకుంటున్నారని కాల క్రమంలో ప్రస్తుతం భూములకు ధరలు రావడంతో కనగాల కొండయ్య వారసులు వెంకటేశ్వరరావు కుమారులు కనగాల కొండయ్య, కనగాల పూర్ణయ్య అట్టి భూమిపై కన్ను వేసి కబ్జా చేసేందుకు ఆలోచనతో గ్రామములోని వ్యక్తులను భూమి పైకి వచ్చి ఎస్సీ కాలనీ వాసులపై దౌర్జన్యం చేసి ఆక్రమించుకునేందుకు ప్రయత్నం చేశారని తెలిపారు అట్టి భూమిని కాలనీవాసులకి తగ్గాలని సోమవారం పెద్ద ఎత్తున పురుషులు మహిళలు కాలనీవాసులు ఆర్డిఓ ఎమ్మార్వో కార్యాలయాలకు వెళ్లి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు దీనిపై అధికారులు స్పందించి తప్పకుండా ఎస్సీ కాలనీ వాసులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్నం జాన్ బాబు, సిద్దెల ప్రసాదు, వంగూరి వెంకటరత్నం గుండె రాజేష్, వంగూరి వెంకటి ,మంగళంపల్లి వెంకటేశ్వర్లు ,వంగూరు గోపి, చిన్నం వెంకటేష్ ,కురుమూర్తి శ్రీను, చిన్నం రవి, సిద్దెల కార్తీక్, మహిళలు సునీత ,నాగలక్ష్మి ,సునిత, చిట్టెమ్మ మార్తమ్మ మరియమ్మ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## సారపాక ఐటీసి యాజమాన్యంపై కార్మికుల నిరసన

### గేటు మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు




**బూర్గంపాడు మే 26 నవభూమి:** బూర్గంపాడు మండలం సారపాక లోని ఐటీసీ కర్మాగారంలో సోమవారం నాడు అన్ని షిఫ్ట్ లల్లో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఐటీసీ పిఎస్పీడీపీ కర్మాగారంలో పెండింగ్ సమస్యలపై యాజమాన్యాన్ని మరియు రికగ్నైసేడ్ యూనియన్ని ప్రశ్నిస్తూ గేటు మీటింగ్ నిర్వహించారు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీ వెంటనే పూర్తి చేయాలని, పెండింగ్ లో ఉన్న ప్రొమోషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, 13వ వేతన ఒప్పందంలోని పెండింగ్ సమస్యలు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ గుర్తింపు యూనియన్ ఆగడాలు రోజుకు రోజు శృతిమించిపోతున్నాయన్నారు. 13వ వేతన ఒప్పందం ఇన్ టైం అగ్రిమెంట్ అని చెప్పి ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం వేతన ఒప్పంద కాలం 4 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ఒప్పందంలో రాసుకున్న సమస్యలు ఇప్పటికీ పరిష్కరించకపోవటానికి యాజమాన్యం గుర్తింపు సంఘం మధ్య చీకటి ఒప్పందాలే కారణమన్నారు. అనంతరం నిరసనగా ఐటిసి అడ్మిన్ బ్లాక్ ముందు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని గుర్తింపు సంఘానికి మరియు యాజమాన్యానికి వ్యతిరేకంగా భారీ నినామాలతో నిరసన తెలియజేశారు. అదేవిధంగా రాసుకున్నటువంటి ఎన్నో సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అవన్నీ త్వరితగతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల నివాసానికి నూతన క్వార్టర్స్ నిర్మాణం. ప్రస్తుతం ఖాళీగా ఉన్న పాత కోటర్స్ కి కౌన్సిలింగ్ చేసి కార్మికులకు ఇప్పించాలని, ఇలా పెండింగ్ సమస్యలు చాలా ఉన్నాయని, త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యూ సి మిత్రపక్షాల నాయకులు, కార్యవర్గ సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

## కోడవటంచ కిన్నెరసాని వాగుపై హై లెవెల్ వంతెన నిర్మించాలని ఎమ్మెల్యేకి వినతి



**గుండాల మే 26 నవభూమి:** కోడవటంచ గ్రామం వద్ద కిన్నెరసాని (ఏడు మేలుకల వాగు) పై ఉన్న లో లెవల్ వంతెన పై ఐ లెవెల్ వంతెన నిర్మించాలని సోమవారం గుండాల మండల పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పర్శక రవి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు పర్శిక రవి మాట్లాడుతూ వర్షాకాలం వస్తుందంటే కొడవటంచ, పాలగుడెం, నాగారం గ్రామాల ప్రజలకు ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు కిన్నెరసాని వాగు వస్తుందని భయాందోళనతో ఉన్నారని, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారు చాలా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే కిన్నెరసాని లో లెవెల్ వంతెనపై హై లెవెల్ వంతెన నిర్మించాలని, కొడవటంచ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఏడు మేలుకల వాగు చేక్ డ్యాం పై వేసిన ఇసుక మేటలను తొలగించి కోడవటంచ, నాగారం, పాలగూడెం గ్రామాల రైతులకు సాగునీరు అందించాలని, ఈ మూడు గ్రామాల్లో ఉన్న అంతర్గత రోడ్లకు సిసి రోడ్లు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే ని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తక్షణమే ఈ సమస్యలు పరిష్కరిస్తానని త్వరలో కోడవటంచ, నాగారం, పాలగూడెం గ్రామాలు పర్యటిస్తానని హామీ ఇచ్చారు.

## జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ ఆవరణలో, ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ: జక్కంపూడి కిషోర్



**తల్లాడ, నవభూమి,, మే 26:** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామంలో మంత్రుల ఎమ్మెల్యేల ఫ్లెక్సీలకు పాలాభిషేకం. సోమవారం జక్కంపూడి కిషోర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పట్టాల అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు పట్టాలు పంపిణీ జరిగిందని, బిల్లుపాడు గ్రామానికి జుక్కుల లక్ష్మయ్య కి అర్హులైన పేదలకు ఇల్లు పట్టాలు పంపిణీ చేసిన, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రుల ఎమ్మెల్యేల ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేయటం జరిగింది. ఇంతటి మంచి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తులో విజయవంతం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ, దీవెన కృష్ణయ్య, జక్కంపూడి రమేష్, సామినేని రామ్ అప్పారావు, బెగ్ నాగుల్ మీరా, బిల్లిపాడు గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పాలాభిషేకం చేశారు.



## 30న ఆపరేషన్ కగార్‌కు

# వ్యతిరేకంగా గుండాలలో నిరసన

**గుండాల మే 26 నవభూమి:** మధ్య భారతం లోని ఛత్తీస్ గడ్ రాష్ట్రంలో సహజ వనరులను కొల్లగొట్టడానికి అడ్డుపడుతున్న ఆదివాసులను వారికి అండగా నిలుస్తున్న మావోయిస్టులను నిర్మూలించడానికి బహిరంగ ముహూర్తాలు పెడుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దలు మోదీ-అమిత్ షాలు, నంభాల కేశవరావు హత్యపై హర్షా ద్వానాలు వ్యక్తం చేయడం ఎంతో శోచనీయం అని తుడుందెబ్బ నాయకులు అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో 200 సంవత్సరాల క్రితం పోరాటం ప్రారంభించిన ఆదివాసులకు అండగా నిలబడ్డ అల్లూరి సీతారామరాజు లాంటి వాళ్ళను సైతం తెల్లదొరలు దేశద్రోహులుగా, రాజ ద్రోహులుగా చిత్రించారు. ఆదివాసుల స్వతంత్ర పరిపాలనా వ్యవస్థను కుప్పకూల్చిన బ్రిటిష్ వలస పాలకుల నుండి విముక్తి పొందామంటున్నారు మన పాలకులు. మన రాజ్యాంగం 5,6 వ షెడ్యూల్ల ద్వారా ఆదివాసి ప్రాంతాలకు,నివాసాలకు,జన సమూహాలకు పలు రక్షణలు కల్పించింది. పలు చట్టాలతో పాటు,ప్రత్యేక అధికారాలనిచ్చింది. 2024 జనవరిలో కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు ప్రారంభించిన ఆపరేషన్ కగార్ ద్వార లక్షలాది ఎకరాల్లో సాయుధ బలగాల శిబిరాలు ఏర్పడి అడవులలో స్వతంత్ర జీవనం సాగించే ఆదివాసులను బలవంతంగా క్యాంపులకు తరలిస్తున్నారు. వినని గ్రామాలపై దాడులు, బెదిరింపులు,చివరకు బాంబుల దాడులు చేస్తూ జన జీవితాన్ని అల్లకల్లోల పరుస్తున్నారని వార్తలొస్తున్నాయి. వందలాది మంది ఆదివాసులు, మావోయిస్టులు మరణిస్తున్నారు. ఈ విధ్వంసకాండ ప్రపంచానికి తెలియకుండా మీడియా పైన అనేక ఆంక్షలు ప్రకటిస్తున్నారు. దీనికి పరాకాష్టగానే



సి.పి.ఐ(మావోయిస్టు) ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు ఆయనతో పాటు మరో 27 మందిని ఎన్ కౌంటర్ పేర పట్టుకొని మట్టు పెట్టారని అనేక వార్తలు వెలువడుతున్నాయి. అందుకే ఆపరేషన్ కగార్ ప్రారంభించిన 2024 జనవరి నుండి అన్ని సంఘటనలపై, హత్యలపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని స్వతంత్ర న్యాయ విచారణకు ఆదేశించాలని కోరారు. ఈ హత్యలను తీవ్రంగా ఖండిస్తూ ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఆందోళన బాట పట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల 30న ఆపరేషన్ కగార్ కు వ్యతిరేకంగా జరిగే నిరసన ప్రదర్శనలో పాల్గొనాల్సిందిగా తుడుందెబ్బ, రైతుకూలి సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతుకూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మోకాళ్ళ సమ్మయ,తుడుందెబ్బ రాష్ట్ర కన్వీనర్ కోడెం వెంకటేశ్వర్లు, తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు ముక్తి రాజు, తాటి మధు, గుమ్మడి రామకుమార్, రైతుకూలి నాయకుడు బొమ్మెర్ల లాలయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల రక్షణకోసం

# 29 శాఖల జీవోలు చట్టం చేయాలి

◆ ట్రైబల్ అడ్వైజర్ కమిటీ తీర్మానం కోసం ఆదివాసీ ఎమ్మెల్యేలు కృషి చేయాలి ◆ ఆదివాసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల వెల్లడి





**గుండాల మే 26 నవభూమి:** ఆదివాసీ సంఘాల ఉద్యోగ సంఘాల అత్యవసర సమావేశం ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తుడుందెబ్బ, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం, ఆదివాసీ గిరిజన అభ్యుధయ సంఘం, ఆదివాసీ మహిళా సంఘం, ఆదివాసీ టీచర్స్ పెడరేషన్, ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్, ఏఈడబ్ల్యూసిఈ, యూటిఎఫ్, ఎయస్ యు, నాయకపోడ్ సేవ సంఘం, పోడు దెబ్బ, తదితర సంఘాలు హాజరైనాయి. ఐదో షెడ్యూల్ భూభాగంలో ఐటీడీఏ పరిధిలో జరగాల్సిన ఉద్యోగ నియామకాలు,ప్రమోషన్, ట్రాన్స్ఫర్ లు తెలంగాణ రాష్ట్రం వచ్చాక తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తదితర బోర్డులు జనరల్ రిక్రూట్మెంట్ ఇచ్చి షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న డిపార్ట్మెంట్ 29 శాఖల ప్రత్యేక జీవోలను తుంగలో తొక్కి ఆదివాసి నిరుద్యోగులకు అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. జీవో నెంబర్ 3 సుప్రీం కోర్ట్ లో కొట్టుడు పోయింది అన్న నెపంతో పూర్తిగా ఆదివాసీల ఉద్యోగాలను జనరల్ అభ్యర్థుల చేత ఏవిధంగా భర్తీ చేస్తారని అన్నారు. భారత రాజ్యాంగంలో ఐదో షెడ్యూల్ అమలులో ఉంది అని సంగతి ప్రభుత్వానికి తెలియదా అని మండిపడ్డారు. ఆదివాసి ఎమ్మెల్యేలు మంత్రులు గిరిజన సలహా మండలి నిర్వహించి అసెంబ్లీలో తీర్మానం చేసి షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలన్నీ చట్టం చేయవలసిన బాధ్యత ఉంది అని అన్నారు నూతన జోనల్ విధానం అనేది షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగ విరుద్ధమని దానిని మైదాన ప్రాంతంలోని ఇంప్లిమెంటేషన్ చేయాలని షెడ్యూల్ ప్రాంతాన్ని ప్రత్యేక ప్రాంతముగా చూడాలని అన్నారు. తెలంగాణ రాకముందు ఐటిడిఏ ల బడ్జెట్ 100 కోట్లకు పైన ఉండేదని నేడు 10 కోట్లకు లేదని అన్నారు 100 కోట్ల బడ్జెట్లు విడుదల చేస్తూ తీసివేసిన శాకలన్నిటి తిరిగి పునర్నిర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం కల ఐటిడిఎ పరిధిలోనే షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న అన్ని శాఖలు పనిచేయాలని పేర్కొన్నారు కలెక్టర్ అజమాయిసి ఉండదు అని అన్నారు. ఈ హక్కుల కోసం మళ్లీ అన్ని ఆదివాసి సంఘాలను ఐక్యం చేయడానికి మే 31న గిరిజన భవన్ లో రెండవ దఫా సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు తదుపరి జూన్ చివరి వారంలో భారీ బహిరంగ సభను గోదావరి పరివహక ప్రాంత ఆదివాసీల గోస పేరిట ఉమ్మడి ఖమ్మం వరంగల్ కరీంనగర ను కలుపుకొని కొమరం భీమ్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్నట్టు పేర్కొనారు. కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల పట్ల తమ వైఖరిని కూడా స్పష్టం చేయాలని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ ప్రధాన కార్యదర్శి పోడం బాబు యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొప్ప సమ్మరావు తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర సభ్యులు జెజ్జరి దామోదర్ జిల్లా అధ్యక్షులు దుగ్గి చిరంజీవి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ముద్దదబోయిన రవి నాయక పోడు సేవ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండ్ల రాజు పోడు దెబ్బ కాపుల సమ్మయ్య యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు పొడెం సమ్మయ్య ఏటిఏ జిల్లా అధ్యక్షులు ఇరుప బాలాజీ ఏటీఎం జిల్లా అధ్యక్షులు డాక్టర్ మహిపతి సంతోష్ కుమార్ చంద్రకళ ఉద్యోగ సంఘం మహిళా అధ్యక్షురాలు పీరీల చంద్రకళ ఆదివాసి మహిళా సంఘం నాయకురాలు అరేము సత్యవతి రాష్ట్ర ఆదివాసి విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి గణేష్, కన్నయి గూడెం మండల అధ్యక్షులు గుండ్ల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ డాక్టర్లు ల్యాబ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం





**భద్రాచలం మే 26 నవభూమి ప్రతినిధి:** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు వివిధ టెస్టులు మరియు స్కానింగ్, ఎక్సరేలు తీయించుకోవడానికి ప్రైవేట్ ల్యాబ్ లకు పంపించడం వలన అర్హత లేని ల్యాబ్ అసిస్టెంట్లతో టెస్టులు చేయించి అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం నాడు సాయంత్రం ఐ టి డి ఏ సమావేశం మందిరంలో భద్రాచలంలోని ప్రైవేట్ డాక్టర్లతో మరియు ల్యాబ్ అసిస్టెంట్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలోని మార్మూల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి ఎక్కువ శాతం నిరుపేదలైన గిరిజనులు ఏరియా ఆసుపత్రికి వస్తూ ఉంటారని వారికి వివిధ రకాల టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్ లకు వస్తూ ఉంటారని వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అర్హత లేని ల్యాబ్ అసిస్టెంట్లకు వివిధ రకాల టెస్టులు చేసి అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు వివిధ కథనాలు వినిపిస్తున్నాయని అందుకు ప్రైవేట్ ల్యాబ్ లు నిర్వహించేవారు గిరిజనుల నుండి మినిమం ఛార్జీలను మాత్రమే వసూలు చేయాలని అలాగే వివిధ రకాల టెస్టులకు మరియు ఐసీయూలో బెడ్ చార్జెస్, ఇతర రకాల టెస్టులకు సంబంధించిన బోర్డులు ఏ టెస్ట్ కి ఎంత చార్జీ వసూలు చేస్తారో రేట్ల ప్రకారం ల్యాబ్ ముందు డిస్ప్లే చేయాలని, అర్హత కలిగిన ల్యాబ్ అసిస్టెంట్లు మాత్రమే వివిధ రకాల టెస్టులు నిర్వహించేలా చూడాలని, ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహించే డాక్టర్లు బయో మెడికల్ వేస్ట్ మేటీరియల్ ప్రతిదీ డంపింగ్ యార్డులలో వేస్తున్నారని ఇకముందు అలా జరగకుండా చూడాలని, త్వరలో గ్రామపంచాయతీ అధికారులు, వైద్య శాఖ అధికారులతో ఒక బృందాన్ని సర్వే చేయడానికి నియమిస్తున్నామని, ప్రతి ఒక్కరు బయో మెడికల్ వేస్టేజ్ ని ఇష్టం వచ్చినట్టు ఎక్కడబడితే అక్కడ వేయకుండా చూడాలని, నిబంధనలు అతిక్రమించిన డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతివారం నర్సింగ్ పూర్తిచేసిన బాలికలు జీవనోపాధి కల్పించడానికి దరఖాస్తులు పెట్టుకుంటున్నారని అర్హత ఉన్నవారికి మీ ఆసుపత్రులలో నియమించి వారికి జీవన భృతి కల్పించాలని ముఖ్యంగా పి వి టి జి గ్రామాలలో నర్సింగ్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఉన్నారని తప్పకుండా ప్రైవేట్ డాక్టర్లు వారికి జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆస్పత్రికి డెలివరీకి వచ్చే గర్భిణీలు కానీ పేషెంట్లు కానీ డాక్టర్లు చెప్పిందే వింటారని వారికి అర్థమయ్యే రీతిలో తగిన సూచనలు సలహాలు ఇచ్చి గర్భిణీలకు నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని, రోగులకు సరియైన వైద్య చికిత్సలు చేయాలని, ప్రస్తుతం భద్రాచలంలో 14 మంది ఆర్ఎంపీ డాక్టర్లు పనిచేస్తున్నారని, చర్ల మండలంలో అధికంగా ఉన్నట్లు మా దృష్టికి వచ్చిందని, ఆర్ఎంపీ డాక్టర్లు వారి తహతకు మించి వైద్యం చేయకూడదని, మీ దగ్గరకు వచ్చే గిరిజనుల వద్ద అధిక చార్జీలు వసూలు చేయకూడదని, నిబంధనలకు మించి అధిక చార్జీలు వసూలు చేసే ఆర్ఎంపీ డాక్టర్లపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంహెచ్వో డాక్టర్ చైతన్య, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ సుదర్శన్, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ స్పందన, ప్రోగ్రాం అధికారి రాము, ప్రైవేట్ ల్యాబ్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సే రాష్ట్ర ప్రభుత్వ ఏకైక ధ్యేయం

### ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య




**గార్ల, నవభూమి,మే 26:** రైతు శ్రేయస్సే యే రాష్ట్ర ప్రభుత్వ ఏకైక ధ్యేయమని, రైతులు, పేద ప్రజల సంక్షేమాన్ని కోరి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యుడు కోరం కనకయ్య అన్నారు. సోమవారం గార్ల సొసైటీ కార్యాలయం లో రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన పచ్చి రొట్ట విత్తనాలను రైతులకు సబ్సిడీ పై పంపిణీ చెయడం తో పాటు ప్రభుత్వం మంజూరు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి రైతులకు, పేదలకు అండగా నిలిచిందని, ఏ అవాంతరాలు ఎదురైనా రైతులకు రుణాల మాఫీ, పంట భీమా, బోనస్ అందిస్తుందని, ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న పేదలకు వైద్యం సహాయానికి నిధులు విడుదల చేస్తుందన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఆడపిల్లలల తల్లిదండ్రులకు వరం లాంటిదని, వివాహం జరిగిన వెంటనే ప్రభుత్వ పరంగా సహకారాన్ని అందిస్తుదన్నారు. గత ప్రభుత్వం హయాంలో పేదలకు జరిగిన అన్యాయాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలను అన్ని రకాలుగా ఆదుకోవాలనే సదుద్దేశంతో ఎన్నో బృహత్తరమైన పథకాలకు రూపకల్పన చేసి అమలు చేస్తున్నారని కనకయ్య అన్నారు. ప్రజా సంక్షేమాన్ని కోరే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ సహకారాన్ని అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏ డి ఏ శ్రీనివాస రావు,గార్ల తహశీల్దార్ శారద, ఎంపిడిఓ మంగమ్మ, మండల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, గార్ల సొసైటీ సిఈఓ సింగు వెంకటేశ్వర్లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మండల మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



**గార్ల, నవభూమి,మే 26:** విత్తనాల విక్రయాల డీలర్లు ప్రభుత్వ నిబంధనలు విధించాలని పాటించాలని, అతిక్రమిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ మహబూబాబాద్ ఏ డి ఏ శ్రీనివాస రావు హెచ్చరించారు. గార్ల రైతు వేదిక లో సోమవారం నిర్వహించిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీలర్లు ప్రభుత్వ అనుమతి పొంది ఉండాలని, స్టాక్ బోర్డు ఏర్పాటు చేసి విత్తనాలను కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లు అందించి రైతు సంతకం తీసుకోవాలని సూచించారు. గడువు ముగిసిన, విడిగా విత్తనాలు అమ్మకాలు జరిపిన చర్చలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అధిక రేట్లకు విక్రయాల జరుపుతున్నట్లు ఫిర్యాదు లొస్తే తీవ్ర స్థాయిలో చర్యలు తీసుకుంటామని శ్రీనివాస రావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గార్ల వ్యవసాయ శాఖాధికారి కె రామారావు, తహశీల్దార్ శారద, గార్ల ఎస్ఐ రియాజ్ పాష, గార్ల టెక్నికల్ ఏ ఓ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్



**భద్రాచలం మే 26 నవభూమి ప్రతినిధి:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం జూనియర్ ఇంటర్ 302 సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని భద్రాచలం ఈ ఎం ఆర్ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ వందనాబీ దాస్ అన్నారు. సోమవారం నాడు భద్రాచలం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఆదేశాను సారం ఈ ఎం ఆర్ ఎస్ కళాశాలల కన్వీనర్ నాగేశ్వరరావు, ఆర్.సి.ఓ అరుణ కుమారి ఆధ్వర్యంలో వివిధ కోర్సులకు విద్యార్థిని, విద్యార్థులు 302 సీట్లకు గాను 577 మంది విద్యార్థినీ, విద్యార్థులు తమ తల్లిదండ్రులతో స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరు అవ్వగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఖాళీగా ఉన్న 302 సీట్లను మెరిట్ ప్రకారము విద్యార్థినీ విద్యార్థులను పిలిచి వారు ఎంపిక చేసుకున్న ఈ ఎం ఆర్ ఎస్ కళాశాలలో ఎంచుకున్న గ్రూపుల ప్రకారము పారదర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ ములకలపల్లి, సంజయ్ మల్కర్ గండుగులపల్లి, ప్రశాంత్ జిత్ పాల్వంచ, నితిన్ సింగ్ గుండాల, విజయేంద్ర సింగ్ దుమ్ముగూడెం ఈఎంఆర్ ఎస్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, వివిధ కళాశాలల లెక్చరర్స్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

